క్లుప్తంగా

తాగునీటి సమస్యకు పరిష్కారం



మినీ రక్షిత నీటి పథకం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండల కేంద్రం కంచిలి 1, 2 సచివాలయాల పరిధిలో బలియాపుట్టుగ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మూడు బోర్లను, మినీ రక్షిత నీటి పథకాలను మండల పరిషత్‌, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరు చేశారు. ఈ పనులకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల జేసీఎస్‌ కన్వీనర్‌ కొణపల సురేష్‌, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొత్తకోట శేఖర్‌, సాహుకారి చిరంజీవి, రాపాక జోగారావు, ఉపసర్పంచ్‌ బడియా నారాయణ, డొక్కరి మోహనరావు, జోగేశ్వర చౌదరి, శ్యాం ప్రభ, బతకల బిజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో దాతల సాయం కీలకం



మోహన్‌రావును సన్మానిస్తున్న గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు రూరల్‌: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటుతో పాటు దాతల సాయం కీలకమని సర్పంచ్‌ గూడ గిరిజ అన్నారు. గరుడబద్రలో అక్కుపల్లి గ్రామానికి చెందిన దాత జామి మోహన్‌రావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షుడు వై.ధర్మారావు, యువజన సంఘ అధ్యక్షుడు వై.సంతోష్‌, వైఎస్సార్‌ సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, సంఘ సభ్యులు వై.ఆనందరావు, చెల్లూరి ధనరాజ్‌, పాపారావు, జి.నరేష్‌, సురేష్‌, దినేష్‌, దిలీప్‌ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి ఉదారత



పాఠశాలకు స్పీకర్‌ అందజేస్తున్న అశోక్‌కుమార్‌

మందస: మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన అశోక్‌కుమార్‌ పాణిగ్రాహి అనే పూర్వ విద్యార్థి ఉదారత చూపించారు. కుమారుడి జన్మదినం సందర్భంగా పాఠశాలకు సౌండ్‌స్పీకర్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్‌.గణేశ్వరరావు, ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, ఎస్‌.కిరణ్‌కుమార్‌, కానిస్టేబుల్‌ సేనాపతి మురళీ, ప్రభాకర్‌ పాణిగ్రాహి, దుంపల మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంకర తవ్వకాల అడ్డగింత



టిప్పర్లను అడ్డుకుంటున్న ఆర్‌ఐ శివరామకృష్ణ

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపేట సర్వేనంబర్‌ 117-1లో పెద్దకొండ వాలు ప్రాంతంలో శుక్రవారం అక్రమంగా కంకర తరలిస్తున్న టిప్పర్లను ఆర్‌ఐ శివరామకృష్ణ అడ్డుకున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తవ్వకాలను నిలుపుదల చేయించారు. అనుమతి లేకుండా తవ్వకాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమతులకు సంబంధించి మైన్సు కార్యాలయానికి దరఖాస్తు చేసిన అనంతరం తహశీల్దార్‌ కార్యాలయంలో సంప్రదించాలని తహశీల్దార్‌ జామి ఈశ్వరమ్మ పేర్కొన్నారు.

సినిమా థియేటర్‌ వద్ద కొట్లాట

టెక్కలి రూరల్‌: మండల కేంద్రం టెక్కలిలోని భవానీ థియేటర్‌ వద్ద గురువారం రాత్రి జరిగిన కొట్లాటలో ఆదిఆంధ్ర వీధికి చెందిన ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు టెక్కలి ఎస్‌ఐ-2 రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లవీధికి చెందిన సవర రామకృష్ణ స్నేహితుడు కర్రి కృష్ణతో కలిసి సినిమా చూసేందుకు భవానీ థియేటర్‌కు వెళ్లాడు. టికెట్లు తీస్తుండగా ఆది ఆంధ్ర వీధికి చెందిన ఎర్ర భాస్కరరావు గేట్లు పై నుంచి వెళ్తుండగా రామకృష్ణ ప్రశ్నించాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతసేపటి తర్వాత ఆదిఆంధ్రవీధికి చెందిన యువకులు వచ్చి గొల్లవీధికి చెందిన వారిపై దాడిచేశారు. ఈ ఘటనలో రామకృష్ణ తలపైకి ఇటుక విసరడంతో తీవ్రగాయమైంది. క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రామకృష్ణను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై ఆదిఆంధ్ర వీధికి చెందిన ఏడుగురిపై కేసు నమోదు చేశారు.



నందిగాం: జడ్యాడలో కులగణన ప్రారంభిస్తున్న పేరాడ తిలక్‌, దువ్వాడ శ్రీనివాస్‌



కవిటి: కొత్తపుట్టుగలో సిబ్బందికి కులగణన వివరాలిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కులగణనకు శ్రీకారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కులాల వివరాలు సేకరించారు. ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్‌



సోంపేట: బెంకిలి సచివాలయం పరిధిలో కులగణన పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటరమణ



కోటబొమ్మాళి: కులగణన ప్రక్రియను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు



టెక్కలి: గొల్లవీధిలో కులగణనను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సీహెచ్‌.లక్ష్మీబాయి



ఇచ్ఛాపురం రూరల్‌: లొద్దపుట్టిలో కులగణను పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ ఈశ్వరరావు, తహసీల్దార్‌ గురుప్రసాద్‌



మందస: సిరిపురంలో కులగణనను పరిశీలిస్తున్న ఎంపీడీఓ తిరుమలరావు

సామాజిక సంస్కర్త వేమన

ఇచ్ఛాపురం రూరల్‌: సంఘ సంస్కర్త, తెలుగు సమాజానికి తన పద్యాల ద్వారా వెలుగులు నింపిన యోగి వేమన ప్రజా కవిగా తెలుగువారి గుండెల్లో నిలిచిపోయారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. వేమన జయంతి సందర్భంగా శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, కౌన్సిలర్‌ బచ్చు జగన్‌, ఏఓ కె.రామారావు, ఏపీఎం పి.శ్రీనివాసరావు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, ఆశి పురుషోత్తమరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, మరడ వలసయ్య, బుడ్డ రుషి, సంతోష్‌ పాల్గొన్నారు.



యోగి వేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్‌ కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సంఘ ప్రతినిధులు

కాశీబుగ్గ: తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్‌ కలిపించాలని పలాస-కాశీబుగ్గ రాజరాజేశ్వరిదేవి తెలగ కుల సంక్షేమ సంఘ కార్యదర్శి, కోశాధికారి ఎన్‌.వాసు, టి.అప్పారావు కోరారు. శుక్రవారం ఉత్తరాంధ్ర తెలగ కుల ప్రతినిధి పి.వెంకటరామారావు ఆదేశాల మేరకు తెలగ కులస్తులను బీసీలో చేర్చాలని కోరుతూ పలాస తహసీల్దార్‌ మధుసూదనరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో 8 వేలకు పైబడి ఉన్న తెలగ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, బీసీ రిజర్వేషన్‌ లేక ఎదుగుదల లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు లోకు, భాస్కరరావు, ప్రతాప్‌, రాజు, గిరి, ప్రసాద్‌, కామేష్‌, దీన, గోపి, మన్మధరావు, అప్పారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరుతూ ఇచ్ఛాపురం మండలంలోని తెలగ కుల సంఘ ప్రతినిధులు శుక్రవారం మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌ శ్రీహరికి వినతిపత్రం అందించారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

టెక్కలి రూరల్‌: లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి సీనియర్‌ సివిల్‌ జడ్జి జె.శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం టెక్కలి మండల పరిషత్‌ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సచివాలయ ఉద్యోగులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి మహిళా ఉద్యోగులను గౌరవించాలన్నారు. లింగవివక్షను రూపుమాపాలన్నారు. కార్యక్రమంలో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దివ్వల వివేకానంద, ఎంపీడీఓ సీహెచ్‌ లక్ష్మిబాయ్‌, తహశీల్దార్‌ కె.ప్రవల్లిక, ఏఎస్‌ఐ కె.కేశవరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

పేదలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్‌



ఇచ్ఛాపురం రూరల్‌: కేదారిపురంలో వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ పుష్ప, జెడ్పీటీసీ నారాయణమ్మ



కవిటి: బిగొనపపుట్టుగలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మండల కన్వీనర్‌ కడియాల ప్రకాష్‌



కోటబొమ్మాళి: గంగరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



సోంపేట: మాకన్నపురంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ డాక్టర్‌ నిమ్మనదాస్‌



టెక్కలి: బన్నువాడ పంచాయతీ మోదుగువలసలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

శ్మశానం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

కాశీబుగ్గ: పద్మనాభపురం అంబుసోలి గ్రామ పరిసర ప్రాంతంలో 391/6, 246లో శ్మశాన వాటికను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ మీసాల సురేష్‌బాబు కోరారు. శుక్రవారం స్థానికులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులను బెదిరిస్తున్న ఆక్రమణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

పోలింగ్‌ కేంద్రాల పరిశీలన



కృష్ణరాయపురం పోలింగ్‌ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్‌ కలెక్టర్‌ నూరుల్‌ కమార్‌

నందిగాం: మండలంలోని కోమటూరు, కృష్ణరాయపురం పోలింగ్‌ కేంద్రాలను టెక్కలి సబ్‌ కలెక్టర్‌ నూరుల్‌ కమార్‌ శుక్రవారం పరిశీలించారు. వసతులను బీఎల్‌ఓ బొమ్మాళి ప్రసాద్‌, మీనాకుమారిలను అడిగి తెలుసుకున్నారు. కోమటూరు పోలింగ్‌ కేంద్రం శిథిలావస్థకు చేరినట్లు గుర్తించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ వై.వి.పద్మావతి, ఎలక్షన్‌ డీటీ అనిల్‌, శ్యామ్‌ పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత



టెక్కలి: బీమా సాయం అందజేస్తున్న సర్పంచ్‌

టెక్కలి: మండలంలోని కె.కొత్తూరు గ్రామానికి చెందిన పాలిన గంగయ్య ఇటీవల మృతి చెందడంతో వైఎస్సార్‌ బీమా కింద తక్షణ సాయంగా ఆయన భార్య సుజాతకు రూ.10వేలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ మొర్రి శంకర్‌, పంచాయతీ కార్యదర్శి కె.చంద్రరావు, వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ ఎం.లోకేశ్వరరావు, వలంటీర్‌ బి.తిరుపతిరావు పాల్గొన్నారు.

కంచిలిలో..

కంచిలి: మండలంలో అంపురం గ్రామానికి చెందిన పైల అప్పలమ్మ(42) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. వైఎస్సార్‌ బీమా లబ్ధిదారు కావడంతో నామినీగా ఉన్న చిన్న కుమార్తె పైల గీతకు తక్షణ సాయం కింద రూ.10వేలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మద్ది అప్పారావు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆర్థిక సాయం



చిన్నారులకు నగదు, సరుకులు అందజేస్తున్న యువకులు

ఇచ్ఛాపురం రూరల్‌: తండ్రి బాధ్యతారహితంగా వదిలివెళ్లిపోగా, కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో అనాథలుగా మారిన చిన్నారులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు యువకులు. ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి గ్రామానికి చెందిన మల్లవరపు వెంకటలక్ష్మి సంక్రాంతి రోజు ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె బిడ్డలు శరణ్య, లిఖితలకు 'వైబీఎస్‌ ఫౌండేషన్‌' సభ్యులు శుక్రవారం రూ.10వేలు నగదు, ఆరు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు సాయంగా అందజేశారు.

పాతటెక్కలిలో ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాతటెక్కలి జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో 1993-94 టెన్త్‌ బ్యాచ్‌ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

అంబేడ్కర్‌ విగ్రహావిష్కరణ చరిత్రాత్మకం



కాశీబుగ్గ: మాట్లాడుతున్న మంత్రి డాక్టర్‌ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: విజయవాడలో 206 అడుగుల అంబేడ్కర్‌ విగ్రహావిష్కరణ చరిత్రాత్మకమని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్‌ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ బస్టాండ్‌ వద్ద అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా అంబేడ్కర్‌ కాంస్య విగ్రహాన్ని సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కొన్ని పత్రికలు ఒక పార్టీకి కొమ్ము కాస్తున్నాయని, సీఎం జగన్‌కు విగ్రహాన్ని తాకే అర్హతలేదని రాయడం బాధాకరమన్నారు. పేద ప్రజల నాయకుడు మన ముఖ్యమంత్రి అని, దీనిని ప్రజలంతా గమనించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ బల్ల గిరిబాబు, వైస్‌ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, ప్రభుత్వ విప్‌ శంకర్‌ పండా, పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, జేసీఎస్‌ కన్వీనర్‌ బల్ల శ్రీనివాసరావు, నాయకులు డబ్బీరు భవానీశంకర్‌, శిష్టు గోపి, సనపల సింహాచలం, పోతనపల్లి హరిప్రసాద్‌, డొక్కరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్‌ : అంబేడ్కర్‌ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో ఆవిష్కరించిన సందర్భంగా సంఘీభావంగా శుక్రవారం ఎస్సీ హాస్టల్‌ ప్రాంగణంలో అంబేడ్కర్‌ విగ్రహానికి ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ ఆశి పురుషోత్తమరెడ్డి, పీడీ పద్మనాభం, ఉప్పాడ రాజారెడ్డి, మరడ వలసయ్య, బుడ్డ కళ్యాణ్‌ పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్‌: అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ పుష్ప, జెడ్పీటీసీ నారాయణమ్మ



కాశీబుగ్గ: సూదికొండలో అంబేడ్కర్‌ విగ్రహం వద్ద జోహార్‌ చెబుతున్న అంబేడ్కర్‌నగర్‌ వాసులు

సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్‌ సీపీ గెలుపు మంత్రం



నందిగాం మండల పర్యటనలో నాయకులు పేరాడ తిలక్‌, దువ్వాడ శ్రీనివాస్‌

నందిగాం: సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఈ ప్రాంతంలో చేస్తున్న అభివృద్ధే తమను గెలిపిస్తాయని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్‌, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్‌ అన్నారు. శుక్రవారం నందిగాం మండలం కవిటి అగ్రహారం, మర్లపాడు, చెరుకుపల్లి, పీపీపురం, హరిదాసుపురం, మాదిగాపురం, బోరుభద్ర, వజ్జీలుపేట, జడ్యాడ, కాశీరాజుకాశీపురం, బడగాం, దేవుపురం, పెద్దలవునిపల్లి, కాపుతెంబూరు, నౌగాం, చిన్నతామరాపల్లి, పోతులూరు, బెజ్జిపల్లి గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. ఆయా పంచాయతీల సర్పంచ్‌లను, ఎంపీటీసీ సభ్యులను, నాయకులను కలిసి రానున్న ఎన్నికల్లో తమకు పూర్తి సహకారం అందించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. టెక్కలి అసెంబ్లీ, శ్రీకాకుళం ఎంపీ స్థానాలను గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. 2019 ఎన్నికల్లో గెలిచిన రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక జిల్లాలో శాశ్వతంగా గుర్తుండిపోయేలా పోర్టు, కిడ్నీ ఆస్పత్రి, మంచినీటి పథకం, ఆఫ్‌షోర్‌ వంటివి మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైస్‌ ఎంపీపీ సువ్వారి వసంత్‌, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్‌ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కణితి నారాయణమూర్తి, అంబోడి విష్ణు, పోలాకి మోహనరావు, అక్కురాడ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా మహిళా సంఘాల నిర్వహణ

మందస : స్వయంశక్తి సంఘాల మహిళలు సక్రమంగా పని చేయాలని జిల్లా సంస్థాగత నిర్మాణ జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌ కె.మోహనరావు, సెర్ప్‌ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. మందసలోని వైఎస్సార్‌ క్రాంతి పథం కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ మొబైల్‌ బుక్‌ కీపింగ్‌ అప్‌డేట్‌ చేయాలన్నారు. కార్యక్రమంలో లీగల్‌ కోఆర్డినేటర్‌ జమ్మ శ్రీనివాసరావు, సీసీలు సీహెచ్‌ కిషోర్‌కుమార్‌, కె.తేజేశ్వరరావు, పి.గణపతి, కె.కూర్మారావు, సీఓ ఎస్‌.రాజారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐబీ డీజీఎం మోహనరావు

నేడు భల్లూకగిరిపై పుణ్య ఆరాధన

మందస: మండలంలోని పిడిమందస, వీరగున్నమ్మపురం, కుంటికోట పంచాయతీల పరిధిలో భల్లూకగిరిపై ఉన్న శ్రీరామానంద యోగాశ్రమంలో ఈ నెల 20న గురుమాతగా గుర్తింపు పొందిన యోగిమాతమ్మ పుణ్య ఆరాధన జరుగుతుందని అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు పాల్గొని మాత దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.

నేడు వైఎస్సార్‌ సీపీ సమావేశం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ విస్తృతస్థాయి సమావేశం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించనున్నారు. ఈ మేరకు క్యాంప్‌ కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదలైంది. మంత్రి సీదిరి అప్పలరాజు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు.

రైల్వే ఫ్లై ఓవర్‌ పనులు పూర్తి చేయాలి

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే ఫ్లై ఓవర్‌ వంతెన పనులు పూర్తి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ యాదవ్‌ కోరారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళంలో జరిగిన వికసిత భారత్‌ కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్‌.నరసింహారావును కలిసి వినతిపత్రం అందించారు.